*ఎవరి మనసుకూ ఏ సమయంలోనూ నొప్పి కలిగించకుండా ఉండటం మానవ సాధ్యం కాదు. మంచినే కోరి మంచిగానే వ్యవహరించినా ఎవరో ఒకరికి దెబ్బ తగులుతూ ఉంటుంది. దానికి తోడు ఎదురుదెబ్బ తగిలితే ఏమిచేయాలి, ఎందుకు జీవించాలి అన్న ప్రశ్నలు ఉత్పన్నం అవుతాయి. సమాధానం ఒకరినుంచి పొందేది కాదు; అరించేదీ కాదు.*

టీచరు ట్రెయినింగు పూర్తిచేసుకొని ఇంటి కొచ్చేశా విశ్రాంతి తీసుకుందామని. మొదలెట్టాడు మానాన్న—"ఇన్ని సంవత్సరాలు డబ్బు తగలబెట్టి బుర్రను పాడుచేసుకొని చదువు కొన్నది విశ్రాంతి తీసుకొనేందుకేమిరా! అమాంతంగా ఇరవై సంవత్సరాలూ దాటిపోతున్నాయిగదా? యీ వయస్సులో యింతో అంతో సంపాయించకపోతే యింకెప్పుడఘోరించేది?" అని. 'హతోస్మి' అనుకుంటూ తెల్లకాగితాలు తీసుకొని ఏమీ తోచక నాయిష్టమొచ్చిన చోట్లకంతా అప్లయిచేసి కూర్చున్నా.

సరిగా పదిరోజులయిందో లేదో బెంగుళూరు హైస్కూలులో అమాంతంగా నన్ను పడేశారు. తీరా ఆలోచించి దగ్గర్లో వేయించుకొందా మనుకొంటే, చటుక్కున నా బుర్ర యింకో ఆలోచన మీదికి పోయింది. దగ్గరుంటే అమ్మ నాన్నల పోట్లాటలు తీరుస్తూ, తమ్ముడూ చెల్లెళ్ళ కొట్లాటలు సమర్థిస్తూ, వుప్పున్నదా? కార మున్నదా? అని పరామర్శించడం మొదలు పెట్టితే ఆ వచ్చే బడిపంతుల జీతం గంతులేసి అప్పుల పాలై బతకలేని బడిపంతులనైతే యింక నా జీవిత మెందుకు? అందుకే ఎందుకయినా మంచిదని కాస్త దూరంలో వుంటే డబ్బులు పంపించినా అతకని ఆ సంసారాన్ని కళ్ళారా చూడకుండా వుంటే అంతేచాలు. మరుసటి రోజున పెట్టె బేడా నిమిషంలో సర్దిపారేసి బయలుదేరేందుకు సిద్ధంగా వున్నా.

"మీకేం మగవారు, బజార్లు తిరిగి యే హొటళ్ళలోనో రోజుకు అయిదారుసార్లు కాఫీలు పుచ్చుకొని సరిపెట్టుకుంటారు. ఈలాగయితే సంసారాలు గట్టెక్కేదేలాగండి? ఇంట్లో కాఫీ పొడుము అయిపోయి నెలయింది కదా, ఆ విషయ మేమైనా పట్టించుకున్నారూ?" ప్రశ్నించింది అమ్మ.

"హొటలు కాఫీ తాక్కపోతే నీ చేతికాఫీ త్రాగమంటావటే! రుచిగా తయారుచేయమంటే డికాషనో, చక్కెరో ఎక్కువవేసి నాతాడు తెంపుతావుకదా! ప్రొద్దుటినుండి సాయంత్రం వరకు గవర్నమెంటు మనిషినిగదా! ఈ నాలుకకు రుచీ పచీలేకపోతే మెదడు పనిచెయ్యొద్దూ? ఇంటిలో కూచొని ఎన్ని మాటలయినా కుక్కలాగా అరవచ్చుకాని ప్రయోజనం..." నాన్న సమాధానం.



"మీ యిష్టం వచ్చినట్లు కానివ్వండి. రేపటి నుండి హోటలు కారియరే తెప్పించండి. నాచేతి కాఫీ బాగు లేనిది అన్నం కూరలు మాత్రంబాగుంటాయా? నాకూ పని తగ్గుతుంది"—అంది అమ్మ.

"ఇంకమీదట అలాగే తెచ్చుకోవచ్చులే. టెక్నికల్ కోర్సు ఏడవరా అంటే బి. ఏ. వెలగబెట్టి బడిపంతులు కోర్సు తగలబెట్టాడు? ఆ పుత్రుడు మిగిల్చేసంపాదనలో కారియర్లు తెప్పించుకొని యింట్లో పని లేకుండా కూచుంటే సరిపోతుంది. అబ్బ! ఎన్ని సార్లు అయినా అనుభవించగలంగాని సంసారాన్నిఅనుభవించలేముగదా..." అన్నాడు నాన్న.

ఇంక వీరికి వివాదం అంతం కాదని తెలుసుకొని నాన్నను సమీపించా. నాన్నతో సంగతంతా వివరించా. "నీకు యిష్టమొచ్చినట్లు చెయ్యిరా—కానీ కాస్త జాగ్రత్తగా మాత్రం మసలుకో... ఒరే! సుపుత్రా! చూస్తున్నావుగా సంసార బాధ! నా అనుభవం చెప్తున్నారా. సాధ్యమైనంతవరకూ 'ప్రేమజ్వరం' అనేది వుంది చూశావూ? దాన్ని దగ్గరకు రానీకురా! నేను నీ వయసులో మీ అమ్మతో ప్రేమజ్వరంలో పడిందెప్పుడో అయినా యింతవరకూ కోలుకోనే లేదురా! నన్నుగట్టిగా చెప్పమంటే చిరకాలం బ్రహ్మచారి జీవితం గడిపి జీవితాన్ని సార్థకం చేసుకోమంటాను" అన్నాడు నాన్న కోటు తొడుక్కొంటూ...

"అవేం పాడు మాటలండీ! బ్రహ్మచారిగా వుండటానికి వాడికేం ఖర్మం. తండ్రి యిలాగేనా దీవించేది—" అంది అమ్మ ఆప్యాయంగా.

"లేదులేవే! గయ్యాళి గంప పెళ్ళాంతో గంపెడు బిడ్డల్ని కనుక్కొని బడిపంతుల జీవితంలో వెయ్యేళ్ళు సుఖంగా వర్ధిల్లరా సుపుత్రా! అని దీవిస్తానులే" అంటూ ఆయన ఆఫీసుకు బయలుదేరాడు—అప్పుడప్పుడూ ఉత్తరాలు రాయమని గట్టిగా చెప్పిపోతూ.

బ్రతికాంజీవుడా! అనుకొంటూ మూటాముల్లె కాచుకున్న 'టాంగావాలా' కప్పచెప్పి "వస్తానమ్మా" అన్నా. "క్షేమంగా వెళ్లిరా నాయనా! కానీ నేను చెప్పిన మాటలు మరచిపోకురోయ్" అంది అమ్మ. టాంగా మహా జోరుగా చిత్తూరు స్టేషన్ దగ్గరకు వెళ్లిపోయింది. అమ్మ చెప్పిన మాటల్నే పదే పదే ఆలోచించినా ఒక సమాధానానికి రాకముందే కాట్పాడి స్టేషనులో ట్రెయిన్ ఆగిపోయింది—'ఇంక నీ ప్రయాణానికి నేను పనికిరాను దిగవోయ్' అన్నట్లుగా హెచ్చరిస్తూ. ట్రెయిను మారుకుని బెంగుళూరు మెయిలు బండి ఎక్కి కొరతబడిన ఆలోచనలను మళ్లీ ఒకసారి నెమరు వేసుకుందామనే ఉద్దేశ్యంతో బెడ్డను పరచుకొని మళ్లి ఆలోచన మీదికి పోనిచ్చా. పది నిమిషాలనుంచి అదో విధంగా నా వైపే చూస్తూన్న ఒకావిడ 'ఏమండీ! ఆ న్యూస్ పేపరు యిలా పడేస్తారూ?" అంది—



'వానాకాలం వచ్చింది'
ఫోటో—ఎ. వి. వి. నరసింగరావు (కర్నూలు)

'తాను లేవలేని స్థితిలో వున్నట్లు' ఆలాగే పడుకొని. తప్పేముందిలే అనుకుని న్యూస్ పేపరు విసిరివేయడంలో ఆ పేపరు గాలికి టపటపలాడుతూ వెళ్లి ఆమె ముఖాన్ని కప్పిపారేసింది. ఏమంటుందోనని గజగజలాడిపోయాను గాని ఆమె పేపరును చేత్తో పట్టుకొని అర్థంలేని నవ్వు నవ్వి సరిపెట్టుకొంది. ఔచిత్యం లేనివాడులా నేను అమ్మ మాటలను ఆలోచించాలి అన్నట్లు మెదడును ప్రేరేపించా.

"మీా ఊరేదండీ?" అడిగిందావిడ చదువుతూనే. సమాధానమిచ్చేందుకు నెనుదీయలేదు గాని సాధారణంగా ఆ ప్రశ్నతో వదిలేట్టు సూచనలేవీ కనిపించలేదు. అవిడ అడగబోయే ప్రశ్నలన్నిటినీ మనసులో ఆపాదించుకొని నా విషయాలన్నీ ఆమెకు చెప్పేస్తే తరువాత ఆమె అడగటానికి మనం చెప్పటానికీ అవకాశంలేకుండా చేసినవాడినౌతానని "మాది ఫలానా ఊరండి. నేను బి.ఇడి. పూర్తిచేసి బెంగుళూరు త్యాగరాజనగరంలో టీచరుగా వెళ్లుతున్నాను" అనేసి సరిపెట్టుకున్నాను. ఆమె ఆశ్చర్యంగా నావంకే చూచింది. నేను మాత్రం పెడముఖం పెట్టుకొని పడుకొన్నాను.

"అది కాదండీ. కాస్త తీరిగ్గా చెప్పుదురూ! నేనూ ఆ స్కూలుకే అపాయింటయ్యానండీ! ఇద్దర్లం ఒకేచోటుకు పోయేవారం కదా కాస్త చనువిచ్చి మాట్లాడుకొంటూ కాలం గడుపుకోకపోతే ప్రయాణం ఎలా సాగుతుంది చెప్పండి" అన్న మాటలకు చటుక్కునలేచి ఆ ముఖంలోకి చూసేసరికి నా కళ్లు జిగేలు మన్నాయి. నరాలన్నీ ఓమారు వేడెక్కిపోయినయ్—మానాన్న చెప్పిన ప్రేమజ్వరం అనే దీర్ఘ రోగానికి యిది పునాది అనుకుని యిద్దరం కలిసి అటు పంతుల జీవితాలను, ఇటు సమాజ విషయాలను చర్చించుకొంటూ పోయేసరికి అమ్మ చెప్పిన మాటల్ని ఆలోచించడానికి తీరికలేకపోగా వరుసగా 'క్యూ' వద్దలిని నా మెదడుకు గుడ్‌బై చెప్పి తుర్రు

మన్నాయ్. ఆ అమ్మాయికి త్యాగరాజనగర్‌లో బంధువులున్నారట. ఆ యింట్లో తాను కొన్ని రోజులపాటు బసచేస్తుందట! ఎవరూలేని నేను మాత్రం బెంగుళూరులో ఏమూలో ఒక గది తీసుకుని, తాత్కాలికంగా గడుపుదామని నిర్ణయించుకు కూర్చున్నా. ఇంతలో బెంగుళూరు సిటీ రానేవచ్చింది. ఇద్దరం వేరో ఆటోరిక్షాలో కూర్చుని 'తొట్టి' బస్సుస్టాపువరకు వచ్చి నిలిచి పోయాం. ఆమె అడ్రసు నాకు స్వయంగా వ్రాసి యిచ్చి తప్పకుండా కలుసుకోమని గట్టిగా చెప్పి వీలయితే తనకు దగ్గర్లోనే మంచిగది మాట్లాడి వుంచుతానని చెప్పి వెళ్ళిపోయింది.

ఆమె చెప్పిందే మళ్ళీ మళ్ళీ నెమరువేసు కొంటూ అద్దె గదులు ఏవైనా ఖాళీగావున్నాయా అని దారి పొడుగునా పరామర్శిస్తూ వచ్చా. అక్కడే నేను పనిచేయబోయే హైస్కూలు కనిపించేసరికి దగ్గరలో వుండాలని నాకు కాస్త ఉత్సాహం జనించింది. ఇంటి యజమానితో ఆ విషయం మాట్లాడి వెంటనే సామానంతా ఆ గదిలో సర్ది పారేశా. చుట్టుప్రక్కల వున్న కుటుంబాల వారందరూ నావైపు విచిత్రంగా చూస్తూ బిక్కమొహాలు వేసుకొన్నారు. ఆ గదిలో బసచేసి రెండుగంటలయిందోలేదో ఒక బుర్రమీసాల పెద్దమనిషి గది బయటినుంచి "ఏమండీ!" అని కేకవేశాడు. నేను బయటి కెళ్లాను. "మీరు చాలా ధైర్యవంతులుగా కనబడు తున్నారండీ!" అనడంతోటే నా మెదడు తికమకలై పోయింది. ఏమిటని పరామర్శించా.

"త్యాగరాజనగర్ స్కూలులో పనిచేస్తున్న ఒక టీచరు యిందులో ఉరిపోసుకొని మరణించా డండీ. సరిగా సంవత్సరమైపోయింది. అతని కథ చాలా పెద్దది లెండి. అందుకని యీగదిలో ఎవరూ చేరటంలేదు. ఈలాంటి గదిలో మీలాంటి వృద్ధికిరాగలవారు ప్రవేశించడం నాకిష్టంలేదండీ" అన్నాడాయన. చివరికి గదిలోకి రావడానికికూడా భయపడి ఆలాగే వెళ్ళిపోయాడు. విషయాలన్నింటినీ ఆలోచించుకొంటూ స్కూలుకు వెళ్ళిపోయాను. ఆ వీధిలో ఎవరుచూచినా నన్ను గురించి, గదిలో మరణించిన టీచరును గురించి నానావిధాలుగా చెప్పుకొన్నారు. నేను విని చాల వరకు భయపడ్డాను. కాని వెరవని నాహృదిని చేతులో పట్టుకొని నడుం వాల్చాను. కొంత సేపట్లోకి ప్రపంచంలో వున్న గాలంతా నా గది లోకే దూకు తున్నట్టుగా గుయ్యిమని ప్రవేశించింది. చల్లని గాలికి మైమరిచిపోయి బాగా నిద్రపోయాను.

* * *

"సమాజం చేత వింత వింతగా చూడబడ్డాను నేను. కాని ఈ నగ్న సత్యాన్ని నమ్మకస్థుని చెవిలో పడేసి వెళ్ళిపోదామని యింతవరకూ యీ గదిలోనే కాచుకు కూర్చున్నాను. ఆ అదను యిపుడు లభించింది. నీది వెలపులేని హృదయమని నాకు బాగా తెలుసు. అందుకే నా మాటల్ని బాగా ఆలకించి ఆడిపోసుకుంటున్న ఈ కుళ్ళు సమా

## ప్రేమ జ్వరం

జానికి అందజేయ్. నేను నీకు కృతజ్ఞుడుగా వుంటాను.

"కప్పులు సరిగా లేని తాటాకు గుడిసెలో పుట్టాను. రెండు సంవత్సరాలవరకూ ఆ గుడిసె లోనే పెరిగాను. కలో గంజో పోసి సంరక్షణ చేయలేని నా తల్లి ఒక లక్షాధికారికి దత్తు యిచ్చి పైకం తీసుకుంది. అతి సున్నితంగా పెరిగాను. నా చదువు పూర్తిచేసుకొని యింటికి వచ్చేసరికి కన్న తల్లి కనుమూతలతో కష్టపడుతున్నది. అపుడు సమాజ మన్నది, 'కన్నతల్లి కష్టపడు తున్నా, పెడచెవిని పెట్టి జమీందారులాగా తిరుగు తున్నా'డని వేలు చూపెంచింది. కడసారిగా కళ్ళ చూద్దామని ఆ తాటాకు గుడిసెలోకి దూరి పోయాను. చమురులేక దీపం మినుకు మినుకు మంటున్నది. పెద్ద జేసి ప్రక్కగా కూర్చున్నాను. ఆమె కళ్లలో ఆనందబాష్పాలు జలజల రాలినవి. నా వేషం చూచి, నా ముఖంలోని కళాకాంతుల్ని చూచి నాతో మాట్లాడడానికి గూడా జంకింది. 'అమ్మా!' అన్నాను. ఆమె హృదయమే పొంగి పొరలిపోయింది. ఆమె రోగానికి మందులు లేక పోయినా నా శాయశక్తులా డాక్టర్లకు చూపించాను. అందరూ నాలుకలు చప్పరించి ఫీజులు పుచ్చుకొని వెళ్లిపోయారు. ఆశలు వదలుకుని కన్నీరు కార్చుకొంటూ ప్రక్కగా ఆ పూరి గుడిసెలో కూర్చున్నాను. ఆమె గద్గదకంఠాన్ని పెద్దజేసి అంది: "పెద్దింటివాడివి. యేడవ కూడదు. సుకుమారంగా పెరిగిన నీ శరీరం మరణశయ్యలో దరిద్ర దేవతతో కుస్తీలు పట్టి వస్తులు పడుకొంటున్న ఈ పూరి గుడిసెలో కూర్చోరాదు. ప్రస్తుతం నీ మీద నాకుహక్కు లేదు. కాస్త డబ్బుల కాశపడి కలిగినవాళ్ల కమ్ముకున్నాను. నవమాసాలు మోసిన కన్నతల్లిని గాబట్టి ఒక్కమాటంటున్నాను. ఇది ఎంత అసా

### కారణం

*జడ్జి కోర్టులో కాపీయిస్టులు మాట్లాడుకుంటున్నారు.*

*ఒకరు — "పెద్ద పెద్ద ఆఫీసర్లు, డాక్టర్లు, ఇలాంటి వారి దస్తూరీ ఇంత అధ్వాన్నంగా ఉంటుం దేమిటా?"*


*మరొకరు — "అంతమాత్రం తెలుసుకోలేవూ? అలా గోకి పారేస్తే వాళ్ళ స్పెల్లింగ్ తప్పులు, వ్యాకరణ దోషాలు బయటపడవు మరి."*

—సి.హెచ్. ఎల్. సురాగ్ (ధర్మవరం)

ధ్యమో నాకు తెలుసు. నా కోర్కె మన్నించాలి. ఇది నీ మాతృమూర్తి శాసనం. నువ్వు తప్పక సుశీలను పెళ్లిచేసుకోవాలి. దానివల్ల ఎన్ని కష్టాలొచ్చినా ఎదుర్కోవాలి" అన్న అమ్మ మాటలకు నా గుండె గతుక్కుమన్నది. మెదడు తిరిగి పోయింది. వెండ్రుకలన్నీ గగుర్పాటు చెంది మనసు కస్సుబుస్సు మంది.

"నా శరీరంలో ఒక్క అణువు సహితం ఆ మాటలతో ఏకీభవించలేదు. సుశీల నాటుతనం నా సున్నితత్వం ఆపాదించుకొని కన్నీటిని టపటప ఆమె ఎదపై రాల్చాను. నా వ్యతిరేకతను గమనించి ఆమె అన్నది: 'అవును. కలిగిన వాళ్ళు దీని కంగీకరిస్తారని నేనెన్నడూ తలపోయలేదు. కన్న ప్రేమ మనసులో వుంచుకొని నువుపాటిస్తావని అపోహపడ్డాను. మీ మామ కాయకష్టం చేసి సుశీలను పెద్ద జేయగలిగాడు. నేనా కష్టం చేయలేక నిన్ను అమ్ముకున్నాను. నా అదుపులో ఉండి సాకబడివుంటే నీకూ సుశీలకూ పెళ్లి నా ముందు జరిగేది. కాని ఎన్నటికైనా నా కొడుకే అన్న ఉద్దేశ్యంతో సుశీలకు న్యాయం చేకూరుద్దామని నమ్మకొని యింత వరకూ జీవించాను. నా దోషంవల్ల యిది తారుమార యింది. అందుకే ఆలోచిస్తున్నాను-- రోజు రోజుకు సుశీల కన్నీరు కార్చడం చూడడంకంటే బలవంతంగా నను మాయడం మంచిదేమోనని. ఆమె మాటలతో నాకు కొంత ఆవేశం వచ్చిన మాట నిజమే ...

'కలో గంజో పోసి నీవు బతికించివుంటే నన్నెందుకు బతికించలేక పోయావమ్మా? నాసుఖం కోరి పరుల కమ్ముకున్నావెందుకూ? కష్టపడిన వారికే కష్టంఅర్థ మవుతుంది. కష్టమంటే చిన్నతనంనుండీ అర్థం కానివ్వకుండా చేసి నన్ను వేధిస్తున్నావెందుకు? ఆస్తిపాస్తులు వదిలిపెట్టి అరణ్యమధ్యంలో కాపురంచేయమన్నా చేస్తాను. కాని మాట ఇచ్చిన అరుణకు నన్నేమని ముఖం చూపించమంటావు? అరుణ గూడా సుశీలలాగే దిక్కు లేనిది. ఆస్తిపాస్తుల్ని ఆదరించే వాడినయితే అరుణను పెళ్లి చేసుకోబోయే వాడినికాను. ఆమెకు ముందుగా మనసు నిచ్చానమ్మా! నన్ను మన్నించవూ!' అని భోరున ఏడ్చాను. నా ఆవేదన అర్థం కాని ఆమె 'అవునులే— ఇంతకూ దోష మంతా నాది. నీయిష్టమొచ్చినట్లు చేయ్. పైకిలేచి ఈగుడిసెను వదలిపెట్టు, పో—పో దూరంగా పో. లక్షాధికారి బిడ్డల కిక్కడ చోటు లేదు..' అన్నది. ఆమె మాటలు నన్ను తబ్బిబ్బు చేశాయి. అంతలో వెనుకనుండి వింటున్న సుశీల అమ్మకుసపర్యచేసేందుకుఆగదిలోకి వచ్చింది.అమ్మ నావైపూ, సుశీలవైపూ తదేక దృష్టితో కాసేపు చూచి కన్నీరు నయాగరా జలపాతంలా విడుస్తూ కనుమూసింది. సుశీల కెవ్వున కేకవేసి ఆమె మీదపడి నావైపు ముఖమెత్తి చూచింది. నా కళ్లల్లో అతి వేగంగా నీళ్ళు తిరిగి కాసే పటికి ఆగిపోయినాయి. కాసేపటికి పూరి



తిరుత్తణిలో ఆడి కృత్తికనాడు

ఫోటో—ఎస్. జి. శేషగిరి (కోయంబత్తూరు-9)


గుడిసెలవారంతా ఆ గుడిసెలో నిండిపోయారు. నన్ను చూచి తొలగి పోతుండడంచూచి సిగ్గేసి ఇంటి ముఖం పట్టాను. నా ఆవేదన చాల రోజులవరకూ చల్లారలేదు. పడుకొన్న చోటనే పడుకొని పడకల నన్నిటినీ కన్నీటితో తడుపుకొని ఏడ్చుకొన్నాను. పెంపుడు తలిదండ్రులకావేదన అంతుపట్టలేదు. అర్థం కాలేదు. తీరని విచారంతో చనిపోయిన నా తల్లి నా కళ్లకు గట్టినట్లు కనిపించి చీవాట్లు పెట్టుతున్నట్లు అనిపించింది.

"విషవు పరీక్షా అన్నట్లు పెంపుడు తండ్రి ఆరోజునే నాపెళ్లి విషయం ప్రస్తావించారు. లక్షలకు లక్షలు తులతూగే సంబంధమనీ, పేరుకు తగ్గట్లు సరళ సరళంగా ఉంటుందనీ ఈ వివాహం తొందరలో జరిగితే మా ఇద్దరికీ బాధ్యత వదలిపోతుందనీ ఆయన అన్నివిధాలా నూరి పోశాడు. కాని నేను మాత్రం పట్టించుకోకుండా ఉండడం చూచి ఆయన కూడా వెళ్లిపోయాడు.

"పెంచినతల్లి ఆ విషయమై ఎన్నోసార్లు నూరిపోసింది. నిజం చెపితే కొంతవరకు బాగుంటుందని నేను 'అరుణను పెళ్లాడుతున్నానమ్మా' అందుకు నిశ్చయించుకున్నాను' అవేశాను నిర్మొహమాటంగా. ఆమె కోపం మితిమీరిపోయింది. నేనూ గట్టిగానే అన్నాను. 'నేను అరుణను తప్పితే ఇంకొకరిని వివాహమాడను. కావాలంటే జీవితం వరకూ బ్రహ్మచారి జీవితాన్నే గడిపేస్తాను'. తలుపుచాటున అన్నిటినీ వింటున్న నాన్న—'అలా జరగడానికి వీలులేదు. సరళను పెళ్లాడితీరాలి లేదంటావా నీకూ మాకూ యేం సంబంధం లేదు. నీకు ఆస్తిపాస్తులు లేవు. పెంపుడు కొడుకు వన్న మాట మాత్రం జ్ఞాపకముంచుకో—'అన్నాడు. 'ఎలాగయినా పరాయివాడు పరాయివాడే. న్వపుత్రు డెలాగవుతాడండీ! కన్నకొడుకయితే తల్లితండ్రుల్ని ఇంత ధిక్కరించేవాడేనా? శునకాన్ని కనకపు సింహాసనమెక్కిస్తే మాత్రం కుక్కబుద్ధి తారుమారవుతుందా?' అన్న ఆమె మాటల్లో ఎన్ని అంతరార్థాలు తొణికిసలాడేదీ నా కవగాహన మవ్వక పోలేదు. అందుకే నే వన్నాను: "ఆస్తిపాస్తులను నేనేనాడూ ఆశించలేదు. మీరు నన్ను సాకి సవరించి చదువు చెప్పించినందుకు తప్పకుండా మీ ఋణం తీర్చుకొంటాను. వెళ్లొస్తా" అనేశా. వాళ్ళు నా ముఖం వంక చూచి ముఖాలు చిట్లించుకొని లోపలికెళ్లి పోయారు. వారు నన్ను ఆగమని చెప్పలేదు. నేనూ ఆగకుండా ఒక్కమారు విషయాలను అరుణకు చెపుదామని ఆమెను ఒంటరిగా కలుసుకొన్నాను.

వారికీ నాకూ ఋణబంధం తీరిపోయింది అరుణా. అందుకు వగచి లాభం లేదు. ఉన్న చదువుతో ఉద్యోగం చేసి నిన్ను పోషించుకోలేక పోలేను. నీకోసం సర్వం త్యాగం చేశాను. నేను తిరిగి వచ్చేంతవరకూ ఒంటరి జీవితాన్ని గడుపు. ఉద్యోగం లభించగానే నిన్ను నాదగ్గర్లో ఉంచుకొంటాను' అని ఓదార్చాను. అందుకావిడ అంగీకరించింది.

"తగిన సన్నాహంతో ప్రయాణమై బెంగుళూరు చేరాను. ఉద్యోగం సంపాదించుకొనేలోగా నాలుగు మాసాలు సునాయాసంగా దొర్లిపోయినాయ్. ఇప్పుడు నువ్వు చేరిన హైస్కూలులో పంతులు ఉద్యోగం లభించింది. నేనదోవిధంగా ఉండడంచూచి 'నూతన మిత్రుడు సూర్యం నాలోఉత్సాహం జనింపజేయడానికి ఎన్నివిధాలో కృషిచేశాడు. ఈ గదిలోనే చేరి ఒంటరిగా ఆవేదనతో కాలం వెళ్ళబుచ్చాను. సూర్యం ఒక రోజు నా గదిలో ప్రవేశించి తన ఇంటికి విందుకు రావలసిందిగా బ్రతిమాలాడు. అప్పటికి నాపంతుల జీవితం రెండు నెలలు దాటి పోయింది. సూర్యాన్ని కష్టపెట్టడం యిష్టంలేక తక్షణమే ముస్తాబై గత వ్యధల్ని మరుగు పరుచుకొని తియ్యని కబుర్లతో సూర్యం ఇంటి కడప త్రొక్కబోతున్నాను.



చాముండేశ్వరీ ఆలయం ఫోటో—కల్లూరి మురళీధర్

"విలాసంగా ముస్తాబై అటు తిరిగి ఉండిన అరుణ మేమిద్దరం వెళ్లబోయే సమయానికి 'అన్నీ తయారై చాలా సేపయింది. మీ జాగు మీదిగదా!' అంది. అనడంతోటే నాముఖం చూచి ముఖం చిన్నబుచ్చుకొని అటు వైపు తిరిగి పోయింది. అంతలో సూర్యం అందుకొన్నాడు. 'ఈమె నాభార్య. అరుణ' అన్నాడు, 'అరుణా' అని ఒక్కసారి నా ఆవేదనంతా వెళ్లగక్కుతూ గట్టిగా అరిచాను. సూర్యం నిశ్చేష్టుడై నావంక చూశాడు. అరుణ ముఖమయినా చూపించలేదు. వెనక్కు తిరిగి గబగబా నడిచాను. 'దామూ! దామూ' అని కేకలు పెట్టుతూ ఆలాగే సూర్యం అర్థంకాని వాడిలా నిలబడి పోయాడు. నేనీ గదిలో కొచ్చేశాను.

"ఆలోచించండి. నేను వ్యక్తిగా ఎలా జీవించడం. ఎవరికోసం మాతృమూర్తిని తిరస్కరించాను? ఎవరికోసం ఆస్తిపాస్తుల్ని అంకితం చేసుకున్నాను. ఎవరిని సుఖపెట్టడం కోసం యింతదూరం ఉద్యోగాన్వేషణార్థమై బజారులో పరుగులు తీశాను? పెంచిన తలిదండ్రులతో ఋణబంధం ఎందుకు తెంపుకున్నాను? అలాంటి నన్ను విస్మరించి తన బ్రతుకు చూచుకొని పరాయి వ్యక్తిని పెళ్లాడిన అరుణమీద పగతీర్చుకోనా?

"ఆనందంగా సంసారాన్ని సాగిస్తున్న ఆప్తమిత్రుడైన సూర్యాన్ని నాశనం చేయనా? వంచనచే వంచింపబడి, కన్నతల్లిని కాలదన్ని, పోషించిన వారికి దూరమై, ప్రేమచే బంధింపబడి మోసపోయిన నాకు శిక్ష విధించుకోనా?

# ప్రేమ జ్వరం

"ఇన్ని ప్రశ్నలూ ప్రశ్నించుకున్నాను. కాని నాకు నచ్చింది కడపటి ప్రశ్న. తొందరలో వెళ్లి కన్న తల్లిని చేరుకుని క్షమాభిక్ష వేడుకోవాలని నాలోని ప్రతి అణువూ ప్రజ్ఞ పలికింది. బాగా రాత్రయిపోయింది. ఎక్కడా శబ్దం లేదు. చిన్నగా కొని తెచ్చిన లావు తాళ్లను చేర్చి కట్టేంతవరకూ గూడా నా జీవం ఆగలేక పోయింది. ఉరిపోసుకొన్నాను. నిశ్చింతగా కన్ను మూశాను.

"మీరే నిర్ణయించండి. నేను సమాజానికేమి ద్రోహం చేశాను? ఈ గదిలోకి ఎవరు వచ్చినా చేరనివ్వక తరిమివేశారు. నా ఆవేదన చెప్పుదామంటే ఈ గదిలో మనుష్య సంచారమే లేకపోయింది. మీ వెలిపులేని హృదయానికి నా ధన్యవాదాలు. నా కోర్కె తీరింది. నాకింకిక్కడ ఏ పనీ లేదు. వస్తా...."

* * *

మళ్లీ ప్రపంచపు గాలి గుయ్యి మని పెద్దగా శబ్దాన్నిస్తూ గది తలుపులనూ, కిటికీ తలుపులనూ తెరచుకొని రంకెవేస్తూ పరుగెత్తింది. కళ్ళు తెరిచాను. కన్నీటి చినుకులతో నా శరీరమంతా తడిసిపోయింది. ముఖమంతా అక్కడక్కడా కన్నీరు ఆరిన చారలు స్పష్టంగా తగిలినయి. కరస్పర్శలతోనే...కోళ్ళు కూసినయి. తెల్లవారింది.

కాలకృత్యాలు తీర్చుకొని ముస్తాబై తీరికగా నేను బడికెళ్లిపోతూంటే "బ్రతికి బయటపడ్డాడన్నట్టు" ఆశ్చర్యంతో నన్ను సహస్రాక్షులతో పైనుండి క్రిందికి అవలోకనం చేశారు. "ఏమండీ! పంతులుగారూ! రాత్రిబాగా నిద్ర పట్టిందా?" అడిగాడదే బుర్రమీసాలాయన. "ఆహా! చాలా బాగా పట్టిందంటే నమ్మండి. ఆ ఉరి తీసుకున్నాయన మనలాంటి మనిషి కాదండి. చాల మంచి వాడు" అనేసి చక్కా వెళ్లిపోయాను. ఆశ్చర్యంతో అందరూ నన్నుచూస్తూ నిలబడి పోయారు.

స్కూలుకు వెళ్లిన తర్వాత అన్ని విషయాలూ కనుక్కుంటే 'సూర్యం' అనే పంతులన్నాడు: "ఆయనలాంటి వ్యక్తిని నేను చూడలేదండి. ఆయనకు వచ్చిన కష్టాలు ఎవరికీ రాకూడదు. చాల మంచి హృదయం"—అని. నేనా దామూను తలచుకొని ఒకసారి దీర్ఘంగా నిట్టూర్చాను.

సంవత్సరందాకా గడిచిపోతున్నదనగా వేణి మాడమ్ (అంటే ట్రెయినులో పరిచయమైన అమ్మాయి) నన్ను పెళ్లాడమని హెచ్చరించింది. వెనుకా ముందూ ఆలోచించకుండా మిత్రబృందం సహాయంతో బంధువుల కెవరికీ తెలియకుండా వివాహం చేసుకున్నాం. మళ్లీ వేసవి సెలవులు. వెంటనే మా ప్రయాణం.

రైలుదిగి పెట్టెబేడా టాంగాలో వేసుకొని యింటి ముఖంపట్టాం. మా వూళ్లో ఆ రోజున ఏదో గంగమ్మ జాతరట. బంధువులంతా ఆ రోజున యింట్లోనే వున్నారు. మేమిద్దరం ఒకే మారుగా లోపలికి వెళ్లాం. మానాన్న ఎదురయ్యాడు. మా యిద్దరి వైపు ఆశ్చర్యంగా చూచి "ఏరా! సుపుత్రా! ప్రేమజ్వరం నీకూ తగిలింది!" అన్నారు. సిగ్గుతో తలవంచుకొన్నాను. హఠాత్తుగా "నాన్నా! మీరెప్పుడొచ్చారు?' అన్న నా భార్యామణి గొంతు విని "ఎవరా నాన్న!" అని తలెత్తిచూశాను. మా మామయ్య మా ఎదుట నిలబడి "ప్రొద్దున్నొచ్చానమ్మా" అంటున్నారు చిరునవ్వుతో. నాకయితే భలే ఆశ్చర్యమయింది. వేణి వైపు తిరిగి "అయితే నీవు మామయ్య కూతురు 'త్రివేణి'వి అన్న మాట" అన్నాను.

"అన్నమాటేముంది బావా. త్రివేణినే. ముందొకసారి అత్తయ్య నన్ను చేసుకోమంటే వద్దన్నావటగా. అందుకే నన్ను నేను పరిచయం చేసుకోకుండా నీచేత ఆకర్షింపబడ్డాను" అన్నది కొంటెగా నా కళ్లల్లోకిచూస్తూ. 'అదా కథ. భలేదానివే' అనుకొన్నాను.

ఇంతలో మా అమ్మ వచ్చి "నా కోరిక పండిందిరా నాయనా" అంటూ వాత్సల్యంగా తలనిమిరింది. "వాళ్ళు ఇంతదూరం ప్రయాణం చేసివస్తే నీళ్లయినా యివ్వకుండా ఏమిటే నీ చాదస్తం" అన్నారు మా నాన్న. ఆ రోజంతా గంగమ్మ జాతరతో బంధువులతో ఆనందంతో హాయిగా కాలం గడిపాం. ★